ప్రజా సంకల్పం
Maro Praja Sankalpam • Main Edition

నిబంధనలకు విరుద్ధంగా పోలీసుల తీరు

సీఆర్‌పీసీ/బీఎన్ఎస్ఎస్ ప్రకారం అల్లర్లు జరగకుండా కేవలం పాత నేరస్తులు, రౌడీషీటర్లు, పలు కేసుల్లో నిందితులుగా ఉన్న వారిని మాత్రమే తహసీల్దార్ ఎదుట బైండోవర్ చేయాలి. కానీ ప్రస్తుతం జరుగుతున్న తీరు మరోలా ఉంది. ఎలాంటి నేర చరిత్ర లేని ప్రతిపక్ష పార్టీ నేతలు, మాజీ ప్రజాప్రతినిధులు, సామాన్య కార్యకర్తలను లక్ష్యంగా చేసుకుని రాజకీయ కక్షసాధింపు చర్యలకు పాల్పడుతున్నారు. నామినేషన్లు కూడా వేయకుండా ముందే భయభ్రాంతులకు గురిచేస్తున్నారు. ప్రజాస్వామ్యంలో ప్రజలే నిర్ణేతలుగా ఉండాలి కానీ, పోలీసులను అడ్డుపెట్టుకుని చేసే ఇటువంటి అణచివేత చర్యలు ఎక్కువ రోజులు సాగవని, ప్రజలు తగిన సమయంలో తగిన బుద్ధి చెబుతారని రాజకీయ విశ్లేషకులు హెచ్చరిస్తున్నారు. చట్టాన్ని, వ్యవస్థలను కాపాడాల్సిన పోలీసులే ఒక రాజకీయ పార్టీకి కీలుబొమ్మలుగా మారి ప్రతిపక్షాన్ని అణచివేయడం ప్రజాస్వామ్యానికే పెనుముప్పు. నామినేషన్లు వేయకుండా అడ్డుకోవడం, బైండోవర్లతో భయభ్రాంతులకు గురిచేయడం ద్వారా ఎన్నికల్లో గెలవాలని చూస్తున్న చంద్రబాబు సర్కారు కుట్రలను ప్రజలు గమనిస్తూనే ఉన్నారు. పోలీసుల జులుం ఎంతగా పెరిగినా, ప్రజా సంకల్పంతో ముందుకు సాగుతున్న వైయస్సార్‌సీపీ శ్రేణుల గొంతును ఎవరూ నొక్కలేరు. రాబోయే ఎన్నికల్లో ప్రజలే స్వయంగా ఈ అరాచక పాలనకు తగిన బుద్ధి చెప్పడం తథ్యం.